భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడబిడ్డలు

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలోని శివాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మలతో చిన్నారులు, మహిళ

మంగపేట:కమలాపురంలో బతుకమ్మలతో మహిళలు

గోవిందరావుపేట : చల్వాయిలో బతుకమ్మలతో..

వెంకటాపూర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

భూపాలపల్లి రెడ్డి కాలనీలో..

కన్నాయిగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఘనంగా పూల పండుగ

- ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో ఆడిపాడిన ఆడబిడ్డలు
- సందడిగా మారిన ఆలయాలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ఆడబిడ్డలకు ఎంతో విశిష్టమైన పండుగ బతుకమ్మ. మొదటి రోజు బుధవారం ఎంగిలి పూలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, గుమ్మడి పువ్వులతో మహిళలు బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మలతో ఆలయాలకు చేరుకొని ఆడిపాడారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దూల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. కోలాటాలతో నృత్యాలను ప్రదర్శిస్తూ బతుకమ్మ ఆడుతూ తమ బతుకును తీర్చాలని గౌరమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికొకరు వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని శివాలయంలో జరిగిన సంబురాల్లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పాల్గొన్నారు.

ములుగు శివాలయంలో బతుకమ్మ ఆడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

ఏటూరునాగారం : బతుకమ్మ ఆడుతున్న ఆడబిడ్డలు

చిట్యాల : కైలాపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో మహిళలు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో..

వాజేడు : గుమ్మడిదోడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గణపురం : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ, రెడ్డి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అన్యాయంపై ప్రశ్నిస్తే బెదిరించడం సరికాదు

బిల్ట్ కార్మికుల ఆవేదన

మంగపేట, అక్టోబర్ 2 : కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ కార్మికులుగా వేతన చెల్లింపుల్లో జరిగిన అన్యాయంపై ప్రశ్నిస్తుంటే ఫ్యాక్టరీ గేటు వద్ద నోటీసులు అంటించి తమను బెదిరింపులకు గురి చేయడం సరికాదని కార్మికులు అన్నారు. ఈ మేరకు వారు బుధవారం సాయంత్రం కార్మికులు ఓలేఖను విడుదల చేశారు. ఎవరో దయా దాక్షిణ్యాలతో తమకు డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదని, తాము కర్మాగారంలో కష్టపడి పనిచేసిన దానికే వేతనాలు అడుతున్నట్లు తెలిపారు. 2015 నుంచి 2020 వరకు రావాల్సిన వేతనాలు చెల్లిస్తామని 2016 వరకే కటాఫ్ అని చెప్పడం న్యాయం కాదన్నారు.

ఈ వ్యవహారంపై కార్మిక జేఏసీ నాయకులు సమాధానం చెప్పక పోవడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కార్మికుల ఖాతాల్లో వేతనాలు వేశామంటున్న యాజమాన్యం ఏ మేరకు వేశారో ప్రకటించాలన్నారు. రావాల్సిన వేతనాల విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాడుతున్నామే తప్ప చట్టవిరుద్ధంగా వ్యవహరించడం లేదని స్పష్టం చేశారు. తమకు తగిన న్యాయం జరిగేంత వరకూ కార్మికశాఖ సహకారంతో న్యాయపోరాటం చేస్తామన్నారు.

ఆరోగ్య కరమైన జీవనశైలి పెంపునకు కృషి

భూపాలపల్లి జిల్లా అటవీ శాఖ అధికారి వసంత

రేగొండ, అక్టోబర్ 2 : ప్రజల ఆరోగ్య కరమైన జవన శైలి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అటవీ శాఖ అధికారి జే వసంత అన్నారు. తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని వసంత ప్రారంభించారు. అనంతరం గుట్టల ప్రాంతంలో మొక్కలు నాటి, రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం మాట్లాడుతూ వర్యావరణ సమతుల్యతను కాపాడడం, సుస్థిర అభివృద్ధికి సమాజ శ్రేయస్సును ప్రోత్సహించడం తోపాటు చెట్లు పెంచడం మన అందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్ ఆర్వో నాగరాజు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సిబ్బంది రమేశ్, డాక్టర్ సామల రమేశ్, శాస్త్రవేత్త గౌతమి పాల్గొన్నారు.

పాండవుల గుట్టలో మొక్కలు నాటుతున్న అధికారులు

వయోవృద్ధులకు అండగా నిలవాలి

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రారావు

కృష్ణకాలనీ, అక్టోబర్ 2 : వృద్ధులను ప్రేమతో గౌరవంగా చూసుకుంటూ వారికి అండగా నిలవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రారావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వృద్ధాశ్రమంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయగా జడ్జి హాజరై మాట్లాడారు. వయోవృద్ధులు మన నుంచి ప్రేమ, మర్యాద, ప్రశాంతతను తప్ప మరేమీ ఆశించరన్నారు. వృద్ధుల ఆరోగ్యం బాగుండాలనే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వయో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాది మంగళపల్లి రాజ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ సంపత్, వుద్ధాశ్రమ నిర్వాహకురాలు శైలజ, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

వెంకటాపూర్, అక్టోబర్ 2 : గాంధీ జయంతి సందర్భంగా 39వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఇంచర్ల కమాండెంట్ ప్రశాంత్‌కుమార్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు, రామప్ప దేవాలయం ముందు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగించి, గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ రజిత, అసిస్టెంట్ కమాండెంట్ నారాయణ్ తుకారాం, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చెత్తను తొలగిస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బంది

బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి

నమస్తే నెట్ వర్క్, అక్టోబర్ 2 : మహాత్మా గాంధీ చూపిన మార్గంలో పయనించి, ఆయన ఆశయాలను కొనసాగించాలని వక్తలు అన్నారు. బుధవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ములుగు కలెక్టరేట్‌లో కలెక్టర్ టీఎస్ దివాకర, జయశంకర్ భూపాలపల్లిలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా, భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీసిద్ధు, మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి అధికారులతో కలిసి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ములుగు అదనపు కలెక్టర్ సంపత్‌రావు, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్ : గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

భూపాలపల్లి రూరల్ : గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మంగపేట, అక్టోబర్ 2 : చుంచుపల్లి పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ పాపారావు ఇటీవల మృతి చెందాగా, బాధిత కుటుంబానికి జిల్లాలోని ఆయా పీహెచ్‌సీల ల్యాబ్ టెక్నీషియన్‌లు బుధవారం రూ.12,500 ఆర్థిక సాయం అందించారు. ఎల్‌టీలు కోరెం శ్రీనివాస్, కోటె శ్రీనివాస్‌రావు, చిడెం చంద్రశేఖర్, గట్టి రాంబాబు, హెచ్‌వీ వట్టం గంగ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి హేయమైన చర్య

గణపురం, అక్టోబర్ 2: మూసీ పరీవాహక బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల హక్కులు పూర్తిగా కాలరాయబడ్డాయని, తెలంగాణ భవన్ మీద దాడి సరికాదన్నారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక చర్యలకు ప్రజలు రేవంత్‌ను మూసీలో కలపడం ఖాయమన్నారు.

వృద్ధులకు సత్కారం

మహముత్తారం, అక్టోబర్ 2 : మండలంలోని పోలారం, ములుగుపల్లి సింగంపల్లి గ్రామ పంచాయతీల్లో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవో శ్రీనివాసరావురావు ఆధ్వర్యం లో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. మొదట గ్రామస్తులు, విద్యార్థులతో పిరముల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సభలో 75ఏండ్లు పూర్తయిన వృద్ధులు గ్రామ అభివృద్ధిలో వారి అనుభవాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఎంపీడీవో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ స్పెషలాఫీసర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీ వో, కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌కు తగ్గిన వరద

మహదేవపూర్,అక్టోబర్ 2 : మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీ(మేడిగడ్డ) బరాజ్‌కు వరద ప్రవాహం తగ్గుతోంది.బుధవారం బరాజ్ ఇన్‌ఫ్లో 1,40,310 క్యూసెక్కులు కాగా, బరాజ్‌లోని మొత్తం 85గేట్లు ఎత్తి అంతేమొత్తంలో దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రస్తుత వరద ప్రవాహం సముద్రమట్టానికి 90.60 మీటర్ల ఎత్తులో ఉంది.వదర ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉందని భారీ నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలి

మహదేవపూర్, అక్టోబర్ 2 : ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్లు, హార్టికల్చర్ తోటల పెంపకానికి ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని జీపీ కార్యదర్శి సృజన్ అన్నారు. బుధవారం పెద్దంపేట గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవాలో చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు.

ప్రభుత్వ దవాఖానలో సదుపాయాలు కల్పించాలి

మహదేవపూర్, అక్టోబర్ 2 : మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక దవాఖానలో మౌలిక సదుపాయాలు, డాక్టర్ల కొరతను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, అనస్తీషియా, పిల్లల వైద్య నిపుణులు, శస్త్ర చికిత్స వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. అలాగే కిడ్నీ, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించేలా చొరవ చూపాలని విన్నవించారు. రాష్ట్ర నాయకుడు లింగాల రామయ్య, మండలాధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్, మోటం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 2 : మండలకేంద్రం నుంచి ఎదిర వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి పనులు పూర్తి చేయాలని కోరుతూ మండలకేంద్రంలోని శివాలయం గుడి సెంటర్ వద్ద యువకులు రాస్తారోకో చేశారు. పనులు పూర్తయ్యే వరకు రోడ్డుపై వాటర్ కొట్టి దుమ్ము లేవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తహసీల్దార్‌గా వేణుగోపాల్

కన్నాయిగూడెం, అక్టోబర్ 2 : మండల తహసీల్దార్‌గా వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ సలీం ములుగు కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా వెళ్లడంతో వేణుగోపాల్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌ను కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులు అప్పర్‌పాషా, రాంబాబు, భాస్కర్, రాజబాబు, సత్యనారాయణ, సుధాకర్, నగేష్ తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

'స్వచ్ఛత'ను నిరంతరం కొనసాగించాలి

గణపురం, అక్టోబర్ 2 : స్వచ్ఛత కార్యక్రమాన్ని గ్రామాల్లో నిరంతరం కొనసాగించాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో కార్యదర్శులు విజేందర్, షఫీ, నాగమణి, ముక్కెర హేమంత్, రాకేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా గ్రామ సభలకు ఎంపీడీవో హాజరై మాట్లాడారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో వీలైనన్ని మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనుల వివరాల గుర్తింపు ప్రణాళికలపై చర్చించారు. ఆయా గ్రామాల్లో జరిగిన పనుల వివరాలను కార్యదర్శులు సభకు వినిపించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, టీఏలు శ్రావణ్‌కుమార్, రాజశ్రీ, నవ్య, ఎఫ్ఏలు దూలం శ్రీదేవి, సుజాత, సారంగం, శారద పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి దుస్తులు పంపిణీ

గణపురం, అక్టోబర్ 2 : గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బుధవారం ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తారని, వారికి ఎంత జీతం ఇచ్చినా తక్కువే అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, నాయకులు బొట్లపాటి నాగేశ్వర్‌రావు, టీఏ శ్రావణ్‌కుమార్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ దూరం శ్రీదేవి పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

కాటారం, అక్టోబర్ 2 : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాటారంలో జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గారెపల్లి కూడలిలో జెండావిష్కరణ చేసిన అనంతరం మహేందర్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో దళితులపై దాడులు, మహిళలపై లైంగిక దాడులు, మూఢ నమ్మకాలు, మత గొడవలు, కుల వివక్ష ఎక్కువయ్యాయని, శాంతి భద్రతలు లేకుండా పోయాయన్నారు. కుల వివక్షతకు గురైతే తమ దృష్టికి తీసుకొస్తే బాధితుల తరుపున పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, రవి, శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 2 : మండలకేంద్రంలోని వేపచెట్టు సెంటర్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం.. శాంతినగర్ గ్రామానికి చెందిన శివరెడ్డి పాత్రాపురం గ్రామానికి చెందిన రామకృష్ణలు రెండు ద్విచక్రవహనాలపై వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా స్థానికులు వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

గోవులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు

గోవిందరావుపేట, అక్టోబర్ 2 : గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు. రాఘవపట్నం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా రెండు వాహనాలలో ఎలాంటి అనుమతి లేకుండా ఆవులను తీసుకెళ్తున్న పలువురిపై కేసు నమోదు చేశామన్నారు. గోవులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించినట్లు తెలిపారు.

పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నం

గణపురం, అక్టోబర్ 2 : పోలీసులు రమ్మన్నారని మనస్తాపంతో ఓ వ్యక్తి స్టేషన్ గేటు ఎదుట బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన పోలీసులు అతడిని వెంటనే 108 వాహనంలో ములుగు సివిల్ దవాఖానకు తరలించగా అతని పరిస్థితి నిలకడగా ఉంది. వివరాలిలా ఉన్నాయి.. గాంధీనగర్ గ్రామానికి చెందిన మోటపోతుల రాజు కొందరి వద్ద అప్పు చేశాడు. అప్పులు ఇచ్చిన వారు రాజు తల్లిదండ్రులను అప్పు తీర్చాలని ఒత్తి చేయడంతో పాటు వేధించారు. ఈ విషయంపై తల్లిదండ్రులు కొడుకును మందలించడంతో రాజు వారిపై దాడి చేశాడు. దీంతో తల్లిదండ్రులు రాజుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ నిమిత్తం పోలీసులు రాజును బుధవారం స్టేషన్‌కు పిలిపించారు. దీంతో అవమానం తట్టుకోలేక స్టేషన్ ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

ములుగు సివిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజు

ఎంబీబీఎస్ విద్యార్థినికి పలువురి ఆర్థిక సాయం

ఏటూరునాగారం, అక్టోబర్ 2 : హైదరాబాద్‌లోని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో సీటు పొందిన నిరుపేద విద్యార్థి సాత్విక్‌కు అవసరమైన ఫీజులు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆర్థిక సహాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రూ. 12వేలు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో రూ.10వేలను అందించారు. బీఆర్ఎస్ నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, కాకులమర్రి భాస్కర్‌రావు, ఖలీల్, చిప్ప నాగరాజు, బాస పుల్లయ్య, మెరుగు వెంకటేశ్వర్లు, పర్వతాల ఎల్లయ్య, డోనర్స్ సభ్యులు సయ్యద్ వహీద్, సుకేశ్, గడ్డం మహేశ్, ఇర్సవడ్ల లక్ష్మీనారాయణ, ఇట్టల నగేశ్, మున్నా, గండపల్లి సత్య పాల్గొన్నారు.

సాత్విక్‌కు నగదు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహిళల ఆర్థిక స్వావలంబనకే క్యాంటీన్లు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- కాటారం, మహదేవపూర్ మండలాల్లో మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంభం

కాటారం/ మహదేవపూర్, అక్టోబర్ 2 : మహిళల ఆర్థిక స్వావలంబనకే మహిళా శక్తి క్యాంటీన్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం కాటారం మండలం కొత్తపల్లి, మహదేవపూర్ మండలం కొమురం భీం సెంటర్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లను కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటీన్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఒక పెద్ద మైలు రాయిగా నిలుస్తుందని, ఇది గ్రామీణ అర్థికాభివృద్ధికి పునాదిలాంటిదన్నారు. ప్రత్యేక కార్యాచరణతో మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. యువత, మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కాటారంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చూస్తూ ఐటీఐ, ఇతర విద్యాలయాల కోసం భవనాల నిర్మాణం, అందరికి ఉపయోగపడేలా ఫంక్షన్‌హాల్‌ను నిర్మిస్తామన్నారు. కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ మహిళల జీవితాల్లో మార్పు తీసుకవచ్చే విధానాలు, మహిళల శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోడపడతాయన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, ట్రాన్స్‌జెండర్లు ప్రూటీ, సన్నిత, సన్నిత, తదితరులు తమ సమస్యలపై మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం కాటారం మండలకేంద్రానికి చెందిన కొట్టె బుచ్చమ్మ ఇటీవల మరణించగా వారి కుమారుడు కొట్టె శ్రీశైలం, కుటుంబ సభ్యులను, కొత్తపల్లిలో పలువురి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో అవినాశ్, డీపీవో నారాయణరావు, ఏపీవో రవీందర్, డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, తహసీల్దార్లు నాగరాజు, ప్రహ్లాద్‌రాథోడ్, ఎంపీడీవోలు బాబు, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, బన్సోడ రాణీబాయి, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ, కాంగ్రెస్ కాటారం మండలాధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మద్ది లక్ష్మీనర్సింహమూర్తి, రమేశ్‌బాబు, వెంకటేశ్వర్లు, నగేశ్‌కుమార్, రవీందర్, శ్రీనివాస్, రవి, అంజయ్య, సూరిబాబు, చంద్రమౌళి, మనోహర్, మాజీ సర్పంచ్ కోట రాజబాబు, మాజీ ఎంపీటీసీ రెవెళ్లి మమత, సుధాకర్ పాల్గొన్నారు.

మహిళాశక్తి క్యాంటీన్‌లో టిఫిన్ రుచి చూస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ రాహుల్‌శర్మ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

**గమని